శ్రీఅరుణం



# నీ అడుగులలో... నా జ్ఞాపకాలు ...

కళావేదిక కల్చరల్ & ఛారిటబుల్ ట్రస్ట్ వారి ప్రచురణ

# నీ అడుగులలో... నా జ్ఞాపకాలు...

## (ప్రేమని నమ్మే వారి కోసం)

## శ్రీ అరుణం

ప్రకాశకులు :

**నండూరి రామకృష్ణ**

కళావేదిక కల్చరల్ & ఛారిటబుల్ ట్రస్ట్,

విశాఖపట్నం.

# NEE ADUGULALO... NAA GNAPAKALU

(Premani Nammavari kosam)

- by **Sriarunam**

ప్రథమ ముద్రణ : 2013

ప్రతులు : 500

వెల రూ. : 60/-

రచయిత :

**శ్రీఅరుణం**

22-52-5/1, టౌన్‌హాల్ రోడ్,

విశాఖపట్నం - 530 001.

సెల్ : 9885779207

**Mail : sssvas123in@rediffmail.com**
**Blog : sriarunam_telugublogers.blogspot.com**

ప్రతులకు :

**రచయిత** మరియు

**జ్యోతిష్య ప్రవీణ, జ్యోతిష్య విశారద**

**నండూరి రామకృష్ణ,**

**M.A. (Pol.) M.A. (P.A.), B.Com., L.L.B., PG Dip., IRPM**

**కళావేదిక కల్చరల్ & ఛారిటబుల్ ట్రస్ట్**

ప్లాట్ నెం. 132, సెక్టార్ - 8, ఉషోదయ జం॥,

యం.వి.పి. కోలనీ, విశాఖపట్నం - 530 017.

ఫోన్ : 0891-2711973, సెల్ : 94928 26673

ముద్రణ :

ఫ్రెండ్‌షిప్ గ్రాఫిక్స్, విశాఖపట్నం,

ఫోన్ : 0891-6643352

## 1 వ అధ్యాయం

# ప్రేమ సన్నిధిలో....

నువ్వు పలకకపోతే నీ మౌనంతో నా హృదయాన్ని నింపుకుని పేర్చుకుంటాను... రవీంద్రనాథ్ ఠాగూర్.

## మన సృష్టి...

నీ సృష్టికోసం దేవుడు
ఆలోచన ప్రారంభించినప్పుడే.... నేను పుట్టాను.
నీకు రూపం అద్ది – అమ్మ కడుపులో పవళింపచేసినప్పుడు...
నా పెదవులు నవ్వు నేర్చుకున్నాయి.
ఈ లోకం పొత్తిళ్ళలోకి
నువ్వు ఎగదన్నుకు వచ్చినప్పుడు...
నాకు భావాలకు అంట్లుకట్టడం వచ్చేసింది.
చుట్టు ముట్టిన బంధాలు మిగిల్చిన ఏకాంతం...
నీరాకకు పరిచిన పానుపులా
నువ్వొచ్చావు నా యవ్వనంలోకి.
అనుభవాల వాస్తవాలు... కళ్ళ ముందు పరుచుకుంటుంటే...
మనస్సు వార్ధక్యంలోకి మరలిపోయింది.
నువ్వు నన్ను గుర్తించని స్థితి రాకముందే....
వాస్తవం నా కళ్ళను మూయించింది.
మళ్ళీ దేవుడు...
నా సృష్టికై ఆలోచన ప్రారంభించినప్పుడు....
నా స్వప్నం నీ కడుపులో వికసించింది.

## ఈ గుండె గదులలో...

కనురెప్పలు శ్వాసిస్తే కలలు మేల్కొంటాయి
హృదయపు కొలను నుండి – జ్ఞాపకాల రంగులను ముంచి తెచ్చుకుంటాయి
నేను నువ్వుగా... నువ్వు నేనుగా చిత్రితమవుతున్న
ఆశలను.... విరహమనే కాన్వాసుపై... ముద్రించుకుంటాయి....
అనంతవిశ్వాన్నీ జయించగల వూహల గమ్యం....
నీ దగ్గరకొచ్చేసరికి ఆగిపోతుంది....

నేనంటే ఇంకేంలేదు.... అంతా నువ్వేనంటూ.
నా గుండెలపై తారాట్లాడిన... నీ చేతివ్రేళ్ళు
నా నుదిటిన చుంభించిన నీ బుజ్జి పెదవులు
ఆస్వాదనతో నిండిన మెడపై చెమటను
తుడిచిన చేతులూ,
ముద్దుగా నెత్తిపై కొట్టి "అమ్మోదేవుడి పేరంటూ"
వెనుకగా హత్తుకొని భుజంపై వాల్చిన తల
.... ఎన్నని చిత్రించనూ.. ఈగుండె గదులలో...
నిజంగా.... అరుణానికి సంపూర్ణ వర్ణం ఎవరు గీయగలరు???

– ఆంధ్రభూమి వీక్లి, 2007

## కవన సేద్యం

పచ్చని పొలాల పాపిడిలో
మన ఇద్దరి అడుగుల సంగమం
ఉసిరికాయల చెట్టు దోసిళ్ళలోన
పురివిప్పిన పసితనపు అస్తిత్వం
ఊటబావి నీటిపైన నిటారున పడ్డ అరుణకిరణం
తొంగిచూస్తున్న మన ఆశలను చటేల్మని కమ్మేస్తే
ఆ హృదయపు చేలో....
మన కలల విత్తనాలు ప్రసవించిన మొగ్గలు నా కవితలు,
నీ జ్ఞాపకాలతో నాట్లు వేస్తుంటే...
పిల్లకాలువలా సిరా ధారా ధరిత్రిని నూర్పిస్తూ...
ఉద్దీపించిన పంటకుప్ప అక్షరాల సేద్యం
కల్పనలకు అంట్లుకడుతుంటే
అవి కవితా పుష్పాలవుతున్నాయి,
కల్పనలనే నిజం చేసిన నీ ప్రణయపు మేరుపులు

ఎన్ని అక్షర మొక్కలను నా కవన క్షేత్రంలో పండించాయే?
జిహ్వాగా మారిన... కావ్యమాతే కాళిదాసు అవతారమైతే...
నా జీవాన్నే పరీవృతం చేసిన నీ
అనుభూతులు నా కవనసేద్యానికి సర్వేంద్రియాలు.

– ఆంధ్రభూమి వీక్లి

## నీ అడుగులలో నా జ్ఞాపకాలు....

నా కలలో నీ రూపం ప్రారంభించిన యుద్ధానికి
గుండె వేదికయింది.
ఆ పోరులో... నీ జ్ఞాపకాల అంబులపొదని భుజాన్న వేసుకొని
బయలుదేరాను ప్రపంచానికి సమాధానం చెప్పాలని
మనం నడిచిన దారులన్నీ కలిసి ఏవేవో అలలను నిర్మిస్తున్నాయి?
ఆ నిరంతర శోధనలోనే
నువ్వు నాగుండెలపై సేదతీరిన క్షణాలు...
నాకు కవిత్వం నేర్పి యుద్ధానికి సిద్ధం చేస్తున్నాయి.
కానీ ఇక్కడంతా ఖాళీగా కనిపించింది???
అందుకే నేను బుద్ధి మార్చుకున్నాను,
నీ నువ్వు నుండి తెలుపునీ..
నీ దుఃఖం నుండి నలుపునీ...
మన సన్నిధి నుండి పచ్చదనాన్నీ...
నీ గోము నుండి కెంజాయవర్ణాన్నీ...
మన వియోగం నుండి వివర్ణాన్నీ చిలకరిస్తూ
జీవన కాన్వాసులను... ఆ దారి పొడవునా పేరుస్తున్నాను.
ఆ మార్పు తనకి అమృతం అందించిందేమో...

అప్పటినుండి నా కలానికి... అలుపే లేదు.... పరిధే లేదు....
ఒంటరితనం లేదు ..... నా మాట వినటమూ లేదు.....
ఆయాసపు వడగళ్ళనూ వాటేస్తుంది,
ఆనందపు తుంపరలనూ వాటేస్తుంది,
"అబ్బా ఇన్ని రాతల కోసం ఎంతెంత తిరుగుతున్నావ్రా?" అంటూ....
నువ్వు నన్ను కసురుకుంటుంటే తనలో తానే మురిసిపోతూ...
నన్ను నీతో సమ్మిళితం చేసేస్తుంది.
నాకయితే ఆ సమాగమపు సాధనలో..
ఎన్నెన్నో తెగింపులు నిత్యకృత్యాలయ్యాయి.
ఆ గమకంలో... నీ గమ్యం ఇదేనంటే... దానికోసం....
చీమ కంటిలోనూ దారులు వేస్తా,
నీ స్వరం దాగుందంటే...శంఖువు వొంపులన్నీ నడిచొచ్చేస్తా,
నీ చిత్రం వేయాలంటే...
నా గుండెకాయని శుభ్రం చేసిన రక్తం తెచ్చి రంగులుగా మలుస్తా,
ఇన్ని చేయాలనుకున్న కాంక్ష... నాకు నిఘంటువవుతుంది.
నువ్వు వేస్తున్న అడుగులే.. నా అక్షరనక్షత్రాలను ప్రసవిస్తున్నాయి.

## ఒకే ఒక్కసారి

ఒక్క చూపురా కన్నా కనగానే అమ్మ చూస్తుందే .... అలా,
ఒక్క నవ్వురా బుజ్జీ నేనంతా నీదే కదరా అన్నప్పుడు నవ్వుతావే .....అలా,
ఒక్క ఉత్తరం రా బంగారం
ప్రేమతో నీ చేతివ్రేళ్ళు నా గుండెలపై రాస్తాయే .... అలా,
ఒక్క ముద్దురా ప్రియా కనురెప్పలు చివరిసారి మూతలు పడుతున్నప్పుడు
ఆర్తి తీరని మోహం వుంటుందే .... అలా,
ఒక్క జీవితం రా ప్రేమా
నిన్ను హత్తుకొని నా హృదయం అలాగే ప్రణమిళ్ళేంత వరకూ.

## నా ప్రేయసి నన్ను "కన్నా" అని పిలిచినప్పుడు....

అప్పుడెప్పుడో అమ్మ సృష్టించినట్లు గుర్తు
ఆ తర్వాత.... వయసు దాచేసుకొందో???
మనసు కప్పేసుకొందో??? సమాజం చెరిపేసిందో???
నా కొసమేనంటూ... అదే పిలుపు మళ్ళీ...
ఉంటుందని మరిచిపోయాను.
పెద్దరికపు ప్రాపులో... ఖద్దరు బట్టలు చుట్టుకొని
నా అడుగుల శబ్దానికి నేనే గాంభీర్యాన్నీ పెంచుకొన్నాను,
ఇంతలోనే...హృదయంలో తేనె ఒలకపోసుకున్నట్లు...
అమ్మ దోసిళ్ళలో మళ్ళీ వెన్నపూస బువ్వ తింటున్నట్లు...
చాలా రోజుల తరువాత
"కన్నా" అన్న ఆ పిలుపు నా కోసం వినిపిస్తే....
నేను నిలుపుకొన్న ప్రేమే నాకీ అదృష్టాన్నీ ఇస్తే...
చాలదా ఈ తృప్తి .... నన్ను నేను ప్రేమించుకోవటానికి..

## నువ్వంటే..???

అప్పుడెప్పుడో నన్ను తిట్టుకొంటూ తిరిగి చూడకుండా
వెళ్ళిపోయిందన్న కసితో...
ఎప్పటికప్పుడూనన్ను తట్టిలేపుతూ....
కళ్ళు తెరిస్తే కరిగిపోయే అద్భుతాంలా మారినా...
గుండెలముందు బంధించుకోవాలని
నాకెందుకు అనిపించలేదు?
నా ఈసడింపునీ తన కన్నులతో పొదవిపట్టుకొని
ఆశ చావని అడుగులతో దూరమవుతున్న

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=2437**

* * *